News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :307 | ఖమ్మం | శనివారం, డిసెంబర్ 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## స్పీకర్‌పైకి పేపర్లు విసిరి..వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్‌ఎస్ రచ్చ

- అసెంబ్లీలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేల ఆందోళన
- వెల్‌లోకి దూసుకెళ్లిన హరీశ్, కౌశిక్, వివేకానంద, అనిల్ జాదవ్
- స్పీకర్ పోడియంను టచ్ చేసి, పెద్దఎత్తున నినాదాలు
- ఫార్ములా -ఈ రేసు అంశంపై చర్చించాలని పట్టు
- స్పీకర్‌ను అవమానించినోళ్లను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ డిమాండ్
- బీఆర్ఎస్ ఆందోళనల మధ్య సభ రెండు సార్లు వాయిదా
- నినాదాల మధ్యే భూభారతి బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పొంగులేటి



ఫార్ములా – ఈ రేస్ అంశంపై చర్చించాలంటూ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లొల్లి చేశారు. వెల్‌లోకి దూసుకెళ్లడమే కాకుండా స్పీకర్‌పైకి కాగితాలు చింపి విసిరేశారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎల్పీ ఆఫీస్ నుంచే 'కాంగ్రెస్ హామీల గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులా?' అని నినాదాలు చేస్తూ, ప్లకార్డులతో అసెంబ్లీలోకి ఎంటర్‌అయ్యారు. సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకువెళ్లారు. కీలకమైన భూభారతి బిల్లు అంశంపై చర్చ ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పలు మార్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కోరినా వెనక్కి తగ్గలేదు.ఇదే టైంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఫార్ములా%-%ఈ అంశంపై చర్చ అవసరం లేదని, గవర్నర్ అనుమతి ఇచ్చాకే దానిపై ఏసీబీ కేసు నమోదు చేసిందన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు నినాదాలు కొనసాగించడంతో స్పీకర్ అనుమతితో భూభారతి బిల్లును రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో ప్రవేశపెట్టారు. తర్వాత బిల్లుపై మంత్రి స్పీచ్ ప్రారంభించారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

వివరాలు 2లో..



# కేసీఆర్ ఆర్థిక నేరస్థుడు

## ధరణితో మన రైతుల డేటా విదేశీ వ్యక్తుల చేతుల్లో పెట్టిండు

- అలాంటి వ్యక్తికి ఏ శిక్ష వేయాలో ప్రజలే చెప్పాలి
- కాగ్ వద్దన్న సంస్థకే పోర్టల్‌ను అప్పగించిండు
- వాళ్లు ఒక్కక్లిక్ చేస్తే మన డేటా ఖతమైతది
- బీఆర్ఎస్ హయాంలో అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు.. వేల ఎకరాలు బదలాయించుకున్నరు
- రైతులకు ఉపయోగపడేలా భూ భారతి చట్టం తేస్తుంటే అడ్డం పడుతున్నరు
- ఫార్ములా - ఈ రేసు రద్దుతో 600 కోట్ల నష్టాన్ని ఆపినం
- దీనిపై బీఆర్ఎస్ ఆఫీసులోనైనా చర్చకు సిద్ధమని సవాల్

వివరాలు 2లో..

ధరణితో ఆనాటి సీఎం కేసీఆర్ తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మన రైతుల డేటా మొత్తం విదేశీ వ్యక్తుల చేతుల్లో పెట్టారని ఫైర్ అయ్యారు. "రెవెన్యూ శాఖ, రైతుల మధ్య ఉండాల్సిన భూముల వివరాలను విదేశీయులకు అప్పగించడం ద్వారా ఆనాటి సీఎం కేసీఆర్ తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు. వాళ్లు అక్కడి నుంచి ఒక్కక్లిక్ చేస్తే మన సర్వర్లు క్రాష్‌అయ్యి, మన డేటా ఖతమైపోతుంది.

## గంటలో తిరుమల శ్రీవారి దర్శనం... వారం రోజుల పాటు పైలట్ ప్రాజెక్టు



- సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని ఇటీవల ప్రకటించిన బీఆర్ నాయుడు
- గంటలోపే దర్శనం కల్పిస్తామని వెల్లడి
- మొదట ప్రయోగాత్మకంగా అమలు
- ఏఐ సాంకేతికతతో నూతన విధానం
- విజయవంతమైతే టీటీడీ బోర్డు సమావేశంలో ఆమోద ముద్ర

వివరాలు 2లో..

## జైలు నుంచి విడుదలైన పరిటాల రవి హత్య కేసు నిందితులు

- 2005 జనవరి 24న పరిటాల రవి దారుణ హత్య
- ఐదుగురు నిందితులకు నిన్న బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- 18 ఏళ్లుగా జైలు జీవితాన్ని గడుపుతున్న నిందితులు

వివరాలు 2లో..




# కేటీఆర్‌పై ఈడీ కేసు



- ఐఏఎస్ అర్వింద్‌కుమార్, విశ్రాంత సీఈ బీఎల్ఎన్‌రెడ్డి పైనా..
- 'ఫార్ములా ఈ-రేసు' వ్యవహారంలో కీలక పరిణామం
- ఫెమా ఉల్లంఘనలపై దృష్టిసారించనున్న కేంద్ర దర్యాప్తు బృందం

ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. విదేశీ సంస్థకు నిధులు బదిలీ చేయడంలో అధికార దుర్వినియోగం జరిగిందనే కోణంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తును

వివరాలు 2లో..

## కేటీఆర్ కు వారం రోజుల ఊరట.. విచారణ చేసుకోండి.. అరెస్ట్ అప్పుడే



తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఊరట లభించింది. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ ను 10 రోజుల పాటు అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది హై కోర్టు. అయితే ఏసీబీ విచారణ కొనసాగించవచ్చని చెప్పింది. ఫార్ములా ఈ కార్ రేసులో ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు. డిసెంబర్ 20న విచారణ సందర్భంగా ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్ ను డిసెంబర్ 30 వరకు అరెస్ట్ చేయొద్దని

వివరాలు 2లో..

## భూ భారతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- రెండు, మూడు నెలల్లోపేఅమలుకు విధివిధానాలు
- అన్ని పక్షాల సూచనలు, సలహాలు రూల్స్‌లో ఉండేలా జాగ్రత్తలు
- నేటితో ముగియనున్న అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్, వెలుగు: తెలంగాణ భూ భారతి (భూహక్కుల చట్టం) 2024 బిల్లుకు శుక్రవారం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై శనివారం శాసనమండలిలో చర్చించి ఆమోదించనున్నారు. అనంతరం ప్రభుత్వం ఉభయ సభల ఆమోదం పొందిన భూ భారతిని రాష్ట్ర గవర్నర్ అప్రూవల్ కోసం పంపనున్నారు. గవర్నర్ ఆమోద ముద్ర తరువాత చట్టం రూపకంగా

వివరాలు 2లో..



## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మరో రెండు కీలక ఒప్పందాలు...

- ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్న ఫిజిక్స్ వాలా, టీబీఐ
- మంత్రి నారా లోకేశ్ నివాసంలో ఒప్పందాలపై సంతకాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యమన్న నారా లోకేశ్

వివరాలు 2లో..



## కాపలా కుక్కలే వేట కుక్కలైనయ్..

### ధరణిని అడ్డుపెట్టుకొని భూములు చెరబట్టారు



- బీఆర్ఎస్‌పై మంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫైర్
- ధరణి దోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని ప్రకటన

వివరాలు 2లో..

## వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం

నీట మునిగిన వరి పొలాలు

వాయుగుండంగా బలపడిన తీవ్ర అల్పపీడనం



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనంతో ఉత్తరాంధ్రలో రెండు రోజులనుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పొలాల్లో కోసి ఉంచిన వరి పనలు తడిచిపోయి అన్నదాతలు కన్నీటిపర్యంత మవుతున్నారు. అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం వల్ల అనకాపల్లి, విజయనగరం,

వివరాలు 2లో..

## నందిగం సురేష్‌కు బెయిల్ ఇవ్వలేం

### ఛార్జిషీట్ దాఖలయ్యే వరకూ జోక్యం చేసుకోం:సుప్రీంకోర్టు స్పష్టీకరణ



దళిత మహిళ మరియమ్మ హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు బెయిల్ ఇవ్వడానికి సుప్రీంకోర్టు విముఖత చూపింది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలయ్యే వరకూ జోక్యం చేసుకోబోమని, ఆ తర్వాతే పరిశీలిస్తామని స్పష్టం చేసింది. అయితే వాదనలు

వివరాలు 2లో..

# కేసీఆర్ ఆర్థిక నేరస్తుడు...

- మొదటి పేజి తరువాయి

ఇలాంటి పని చేసిన వ్యక్తికి ఎంతటి కఠినమైన శిక్ష వేయాలో చట్టాలను చదవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో భూభారతి బిల్లుపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్నోళ్లలో మన దేశానికి చెందినోళ్లు ఎవరూ లేరని, విదేశీ వ్యక్తుల చేతుల్లో మన రైతుల భూముల వివరాలు పెట్టారని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. "రెవెన్యూ డిపార్ట్ మెంట్, భూయజమానికి మధ్య ఉండాల్సిన డేటాను డిజిటల్ పోర్టల్ నెపంతో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టారు. మన రాష్ట్రంలో ఎంసీహెచ్ఆర్డీలో అద్భుతమైన సాంకేతికత ఉన్నా.. ప్రజలకు ద్రోహం చేసి సంపూర్ణ సమాచారాన్ని విదేశీ కంపెనీలకు అప్పగించారు. ఆనాడు కేసీఆర్ ఆవేశంతో ఊగిపోతుంటే నాకు అర్థం కాలేదు.. దీని వెనుక ఇంత ఉందని తెలియలేదు" అని చెప్పారు. "ధరణి పోర్టల్ నిర్వహణకు సంబంధించిన అగ్రిమెంట్ లోని 9.20 క్లాజ్ ప్రకారం.. యజమాని పేరు మార్చడానికి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. 9.20.4 క్లాజ్ ప్రకారం.. ప్రభుత్వ ఆఫీసులో ఉండి పనులు చేయాలి. అంటే రెవెన్యూ శాఖకు సంబంధించిన సీసీఎల్ఏ కార్యాలయం నుంచే పని చేయాల్సి ఉంటుంది. కానీ, విజయవాడలో, బెంగళూరులో, ఈశాన్య రాష్ట్రాల నుంచి ధరణిని నిర్వహించారు. కేసీఆర్ మన దేశంలో లేని కంపెనీలకు, విదేశీయులకు ధరణిని అప్పగించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు. దీనిపై ఆయనకు ఎంత కఠినమైన శిక్ష వేయాల్సిన అవసరం ఉందో ప్రజలు ఆలోచన చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**భూహక్కుల రక్షణకే భూభారతి..**

రాష్ట్రంలోని భూ యజమానులందరి హక్కులు కాపాడేందుకు భూభారతి బిల్లు తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ ప్రతిపక్ష పార్టీ అహంకారంతో చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందని మండిపడ్డారు. సహనం కోల్పోయేలా రెచ్చగొట్టి చర్చను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసిందని ఫైర్ అయ్యారు. "పదుల సంఖ్యలో మీటింగ్‌లు, వందల గంటల చర్చ తర్వాత భూ భారతి బిల్లును సభ ముందుకు తెచ్చాం. దీని నిర్వహణను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్ఐసీకి అప్పగించినం. కానీ, పాత సంస్థలు సహకరించడం లేదు" అని చెప్పారు. "ఎక్కడైనా డే టైమ్‌లో రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. కానీ బీఆర్ఎస్ హయాంలో అర్ధరాత్రి కూడా జరిగాయి. ఇలాంటి వ్యవస్థ ఏ రాష్ట్రంలోనైనా ఉందా?. వాళ్ల బండారం బయటపడుతుందనే భూభారతిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేశారు" అని మండిపడ్డారు. "ధరణిలో ఎన్నో ఎకరాల భూదాన్ భూములు, ప్రైవేటు భూముల యజమానుల పేర్లు మారాయి. ఆనాడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫిర్యాదు చేసినా, లెక్క చేయకుండా తిమ్మాపూర్ భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తుల పేరున మార్చారు. రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, సిద్దిపేట తదితర జిల్లాలతోపాటు ఇతర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను ఇతరుల పేరిట బదిలీ చేశారు. మా ప్రభుత్వం వచ్చాక, నేనే పలు చోట్ల కేసులు నమోదు చేయించాను" అని తెలిపారు.

**2010లోనే ఒడిశాలో ధరణి..**

కేసీఆర్ చెప్పుకుంటున్నట్టు.. ధరణిని ఆయనేం కొత్తగా తీసుకురాలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. "తన మెదడును రంగరించి ఒక అద్భుతమైన చట్టాన్ని తీసుకొస్తున్నామని ఆనాడు సభలో అప్పటి సీఎం కేసీఆర్ చెప్పారు. కానీ, 2010లోనే ఒడిశాలో ధరణిని తీసుకొచ్చారు. దాని నిర్వహణను ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి అక్కడి ప్రభుత్వం అప్పగించింది. అయితే అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు – ధరణి పోర్టల్ అప్పగించారని ఒడిశా ప్రభుత్వాన్ని 2014లో కాగ్ తప్పుపట్టింది. కానీ కేసీఆర్ అదే ధరణిని మనపై రుద్ది, కాగ్ వద్దని చెప్పిన అదే సంస్థకు అప్పగించిండు.

2018లో ఐఎల్అండ్ ఎఫ్ఎస్ తో పాటు గాదె శ్రీధర్ కు చెందిన ఈ సెంట్రిక్, విజన్ ఇన్ఫోటెక్ సంయుక్తంగా ధరణి కాంట్రాక్టు దక్కించుకున్నాయి. నిజానికి 2017లోనే ఐఎల్ అండ్ఎఫ్ఎస్ దివాలా తీసి, క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుంది. కానీ సత్యం రామలింగరాజు, అతని కుమారుడితో ఉన్న బంధం (వీరికి చెందిన మెటాస్‌ను ఐఎల్అండ్ఎఫ్ఎస్ టేకోవర్ చేసింది) కారణంగా ఐఎల్అండ్ఎఫ్ఎస్ కు ధరణిని అప్పగించారు. క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉంది. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారు.

ఆ తర్వాత ఐఎల్అండ్ఎఫ్ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన టెరాసిస్ ధరణి కాంట్రాక్టును దక్కించుకున్నట్టు సభలో వివరించారు. ఈ టెరాసిస్ లో 99 శాతం షేర్లు ఫిలిప్పీన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్‌జీ అనే సంస్థ రెండు దఫాలుగా 2021 లో కొనుగోలు చేసింది. మిగిలిన ఒక్క శాతం వాటా మాత్రం కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్ రాజు కొనుగోలు చేశారు. అయినా, ఆ ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్ కు సీఈవోగా మారారు. ఫాల్కన్ ఎస్జీ సంస్థలోని వందశాతం షేర్లు సింగపూర్ కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్ట్ మెంట్స్ అనే సంస్థ కొనుగోలు చేసింది.

# కాపలా కుక్కలే వేట కుక్కలైనయ్..

రాష్ట్రానికి కాపలా కుక్కల్లా ఉంటానన్న గత ప్రభుత్వ పెద్దలు వేట కుక్కల్లా మారి ధరణి సాయంతో వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పేరుతో దొర (కేసీఆర్) చేసిన తప్పుకు రాష్ట్ర ప్రజలు శిక్ష అనుభవించారన్నారు. శుక్రవారం అసెంబ్లీలో భూ భారతి బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత అందులోని ముఖ్యాంశాలను మంత్రి పొంగులేటి సభకు వెల్లడించారు."గత ప్రభుత్వ పెద్దలు క్షేత్రస్థాయిలో భూ బాధితుల కష్టాలను ఏ మాత్రం అర్థం చేసుకోకుండా ఎలాంటి సమస్యల్లేవంటూ బుకాయించారు.

చాలామంది రైతులు భూ సమస్యలతో అధికారుల చుట్టూ తిరిగి పరిష్కారం కాక ఆత్మహత్యలు చేసుకున్నారు. దళిత రైతు మద్దెల కిష్టయ్యలా మరే రైతూ ప్రాణం తీసుకోవద్దనే ధరణి స్థానంలో భూభారతి తెచ్చాం. గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా జరిగిన భూ దోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తాం" అని పొంగులేటి ప్రకటించారు. రాష్ట్రంలోని భూ యజమానులందరికీ మేలు చేసే విధంగా విస్తృతస్థాయి ప్రజాభిప్రాయ సేకరణతో భూ భారతి చట్టం రూపొందించామని వెల్లడించారు. ఇది భూ యజమానులకు చుట్టంగా ఉంటుందని తెలిపారు. "ధరణిలో నా భూమి నేను చూసుకొనే వీల్లేదు. అంతా రహస్యమే. ఇందిరమ్మ ప్రభుత్వంలో దొరలు, సామాన్యులకు ఒకటే విధానం. అంతా పారదర్శకమే" అని పేర్కొన్నారు. "ఆనాటి బ్రిటిష్ దొరలు, జమీందారులు, భూస్వాములు దళారులను సృష్టించి శిస్తు పేరిట భూములను లాక్కుంటే, వేలాది పుస్తకాలు చదివిన అపర మేధావి, నయా నిజాం, ధరణి సృష్టికర్త అయిన ఈ దొర (కేసీఆర్) భూముల డిజిటలైజేషన్ పేరుతో ధరణిని సృష్టించి భూ దోపిడీకి పాల్పడ్డారు. పదేండ్లు రాష్ట్రం ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకుంది. ఆ పెద్దమనిషి చేసిన పాప ఫలితాన్ని రైతులు అనుభవించాల్సిన దుస్థితి దాపురించింది.

ప్రజలు దింపేసినా వారి బుద్ధి మారడం లేదు " అని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. భూ సంస్కరణలపై ప్రముఖ న్యాయ కోవిదుడు పడాల రామిరెడ్డి రాసిన పుస్తకం ఎప్పుడూ ఆనాటి సీఎం కేసీఆర్ టేబుల్ పై కనిపించేదని తన సెల్ ఫోన్‌లోని ఫొటోను మంత్రి చూపించారు. 80 వేలకు పైగా పుస్తకాలు చదివానని చెప్పుకుంటున్న కేసీఆర్ తెచ్చిన లోపభూయిష్టమైన ధరణికి మూడేండ్లకే నూరేండ్లు నిండిపోయాయని ఎద్దేవా చేశారు. కాగా, ఇందిరమ్మ రాజ్యంలో దళిత రైతు మద్దెల కృష్ణయ్య లాంటి పరిస్థితి మరొకరికి రాకుండా ఉండేందుకే భూ భారతి చట్టాన్ని రూపొందించామని తెలిపారు.

## కేటీఆర్‌పై ఈడీ కేసు

- మొదటి పేజి తరువాయి

ప్రారంభించింది. మాజీమంత్రి కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంది. అలాగే రెవెన్యూ(విపత్తుల నిర్వహణ) విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ పూర్వ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డిలను నిందితులుగా చేర్చింది. హైదరాబాద్‌లో ఫార్ములా ఈ–రేస్‌ల నిర్వహణ కోసం యూకేలోని ఫార్ములా–ఈ ఆర్గనైజేషన్స్(ఎఫ్ఈవో) సంస్థకు నగదు బదిలీ చేయడంలో ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్(ఫెమా), ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్(పీఎంఎల్ఏ) కింద కేసు దర్యాప్తు చేయనుంది. సోమవారం తర్వాత నిందితులకు నోటీసులు జారీచేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వారి వాంగ్మూలాలను సేకరించాక తదుపరి కార్యాచరణపై దృష్టి సారించనుంది.

ఉదయం వివరాల సేకరణ.. సాయంత్రం కేసు నమోదు

ఫార్ములా ఈ–రేస్ వ్యవహారంలో ఈడీ వేగంగా స్పందించింది. గురువారం ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం వివరాలు ఇవ్వాలని లేఖ రాసింది. సాయంత్రమే వివరాలు సేకరించి ఈసీఐఆర్ నమోదు చేసింది. ముఖ్యంగా హెచ్ఎండీఏ బ్యాంకు ఖాతా నుంచి యూకేలోని ఎఫ్ఈవో సంస్థ ఖాతాకు జరిగిన నగదు బదిలీ లావాదేవీలపై ఈడీ దృష్టి సారించనుంది. గతేడాది అక్టోబరులో సుమారు రూ.45.71 కోట్లను యూకే అధికారిక కరెన్సీ బ్రిటీష్ పౌండ్ రూపంలో బదిలీ చేసిన ఉదంతంపై ఆరా తీయనుంది. ఈ వ్యవహారంలో ఫెమా, పీఎంఎల్ఏ చట్టాల ఉల్లంఘనలపైనే ఈడీ ప్రధానంగా దృష్టి సారించనుంది. నిధులను విదేశాలకు మళ్లించిన అనంతరం అంతిమంగా మరెవరి ఖాతాలోకైనా చేరాయా..? అనే అంశంపై ఈడీ కూపీ లాగనుంది.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మరో రెండు కీలక ఒప్పందాలు...

అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగు లు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్–టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పం దాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి.ఫిజిక్స్ వాలా ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ లో %ూ×%–ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది.

## స్పీకర్‌పైకి పేపర్లు విసిరి..వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ రచ్చ

- మొదటి పేజి తరువాయి

తమ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానందను ముందుకు తోసుకుంటూ దూసుకెళ్లి పోడియంను పట్టుకున్నారు.

వీరిని మార్షల్స్ అడ్డుకోగా, మార్షల్స్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య తోపులాట జరిగింది. అదేటైంలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కౌశిక్ రెడ్డి ప్లకార్డులను చింపి స్పీకర్ పైకి విసిరేశారు. తర్వాత స్పీకర్ పోడియం కింద ఆఫీసర్ల టేబుల్ మీద ఉన్న పేపర్లను తీసుకున్న కేపీ వివేకానంద మళ్లీ స్పీకర్ మీదకు విసిరేశారు. సభను స్పీకర్ వాయిదా వేశారు.

**స్పీకర్‌కు అవమానంపై కాంగ్రెస్ ఆగ్రహం..**

సభ తిరిగి స్టార్టయ్యాక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మళ్లీ ఆందోళనలు ప్రారంభించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగానే సీఎం కూర్చునే సీటు నుంచి స్పీకర్ సీటు దగ్గరకు వెళ్లేందుకు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కౌశిక్ రెడ్డి ప్రయత్నించారు. వీరిని మార్షల్స్ అడ్డుకొని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూర్చునే వైపు తీసుకొచ్చారు. బిల్లు గురించి పొంగులేటి మాట్లాడుతుండగా కౌశిక్ రెడ్డి పేపర్లు చింపి స్పీకర్ వైపు విసిరేశారు. మంత్రిపైకి దూసుకువచ్చే అవకాశం ఉండడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, విప్‌లు పొంగులేటి చుట్టూ రక్షణగా నిలిచారు.

ఇదే టైంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన చేతిలోని పేపర్లను కౌశిక్ రెడ్డి మీదకు విసిరేశారు. భూ భారతి మీద చర్చ ముగిశాక తన చాంబర్ కు పిలుస్తానని స్పీకర్ హామీ ఇచ్చినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన వీడలేదు. దీంతో మరోసారి సభను స్పీకర్ వాయిదా వేశారు. దళిత స్పీకర్ ను అవమానించిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయాలని విప్‌లు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా నినాదాలు చేశారు.

**స్పీకర్ చాంబర్‌లో మీటింగ్**

సభకు బ్రేక్ ఇచ్చాక స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన చాంబర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఇందులో అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ మీటింగ్‌లో సైతం ఫార్ములా%–%ఈపై చర్చించాలని, దీనిపై సభలో ప్రకటన చేసేంత వరకూ నిరసన కొనసాగిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.దీనిపై ఫ్లోర్ లీడర్(సీఎం)తో మాట్లాడాక నిర్ణయం చెబుతానని స్పీకర్ చెప్పారని మీటింగ్ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లాబీల్లో మీడియాకు తెలిపారు. కాగా, బ్రేక్ సమయంలో లాబీల్లో ఉన్న ఎంఐఎం ఆఫీసుకు విప్‌లు ఆది శ్రీనివాస్, రాంచంద్రు నాయక్ వెళ్లారు. అక్కడికి అప్పుడే ఎంఐఎం ఎల్పీ లీడర్ అక్బరుద్దీన్‌ఒవైసీ రావడంతో ఆయనను సీఎం దగ్గరకు తీసుకెళ్లారు. సభలో తమకు సహకరించాలని ఒవైసీని సీఎం కోరినట్లు తెలిసింది.

పేపర్లు మాత్రమే విసిరేసిన : వీర్లపల్లి శంకర్

మంత్రి పొంగులేటి మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేపర్లు చింపి స్పీకర్ పైకి విసేరేశారని, దీంతో తాను కౌశిక్ మీదకు పేపర్లు విసిరేశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. తమ మంత్రి మాట్లాడుతుంటే ముందుకు వచ్చి స్పీకర్‌పై పేపర్లు వేస్తూ సభా మర్యాద మంటగలిపాడనే పేపర్లు విసిరానన్నారు. కానీ తాను వాటర్ బాటిల్, చెప్పు పట్టుకొని చూపించానని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అసెంబ్లీలో సీసీ టీవీ ఫుటేజీలు ఉంటాయని, అవి చూస్తే వాస్తవం ఏంటో తెలుస్తుందన్నారు.

## నందిగం సురేష్‌కు బెయిల్ ఇవ్వలేం

- మొదటి పేజి తరువాయి

వినిపించడానికి పూర్తి సమయం ఇవ్వాలని ఆయన న్యాయవాది చేసిన విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను జనవరి 7కి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తొలుత నందిగం సురేష్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఈ హత్య కేసుతో పిటిషనర్‌కు సంబంధం లేదని, ఆయన దళితుల్లోని రెండు వర్గాల మధ్య అల్లర్లకు ఉసిగొల్పినట్లు కొందరు చెప్పినా అందులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు ధ్రువీకరించే ఒక్క సాక్షి కూడా లేరని పేర్కొన్నారు. పిటిషనర్‌ను ఇరికించడానికే ఈ కేసు పెట్టారన్నారు.

**ఎఫ్ఐఆర్‌లో ఆరుసార్లు సురేష్ పేరు**

సిబల్ వాదనలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తోసిపుచ్చారు. 2020 డిసెంబర్ 27న జరిగిన సంఘటనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లో పిటిషనర్ పేరు ఆరుసార్లు ఉందని చెప్పారు. అల్లర్లకు వ్యూహకర్త ఆయనేనని.. తన అనుచరులకు డబ్బులు, మద్యం ఇచ్చి మారణాయుధాలతో దాడికి ఉసిగొల్పారని పేర్కొన్నారు. వారి దాడిలోనే మరియమ్మ చనిపోయారన్నారు. ఆ సమయంలో ఆయన అనుచరులు నందిగం సురేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారని, దాడిలో పాల్గొన్న 36 మందిని గుర్తించారని చెప్పారు.

## జైలు నుంచి విడుదలైన పరిటాల రవి హత్య కేసు నిందితులు

దివంగత నేత పరిటాల హత్య కేసులో దోషులు ఈ రోజు జైలు నుంచి విడుదలయ్యారు. కేసులో నిందితులుగా ఉన్న నారాయణరెడ్డి (ఏ3), రేఖమయ్య (ఏ4), రంగనాయకులు (ఏ5), వడ్డే కొండ (ఏ6), ఓబిరెడ్డి (ఏ8)లకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో వీరు రోజు జైలు నుంచి బయటకు వచ్చారు. వీరిలో నలుగురు కడప సెంట్రల్ జైలు, మరొకరు విశాఖ సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. వీరంతా 18 ఏళ్లుగా జైలు జీవితాన్ని గడుపుతున్నారు. 2005 జనవరి 24న పరిటాల రవిని అనంతపురంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో దారుణంగా హతమార్చారు. మొద్దు శీను, రేఖమయ్య, నారాయణరెడ్డి కాల్పులు జరపగా... ఓబిరెడ్డి, రంగనాయకులు, వడ్డే కొండ తదితరులు టీడీపీ కార్యాలయం బయట బాంబులు వేసి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. కాల్పుల్లో రవితో పాటు ఆయన గన్ మన్, ధర్మవరంకు చెందిన ఆయన అనుచరుడు ప్రాణాలు కోల్పోయారు.

ఈ కేసులో 16 మందిని నిందితులుగా చేర్చగా... నలుగురిని కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మిగిలిన 12 మందిలో రామ్మోహన్ రెడ్డి అప్రూవర్ గా మారాడు. ఏ1 మొద్దు శీను, ఏ2 మద్దెలచెరువు సూరితో పాటు తగరకుంట కొండారెడ్డి విచారణ సమయంలోనే హత్యకు గురయ్యారు. మర్డర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి కూడా ఆరోపణలు ఎదుర్కొన్నారు. అయితే సీబీఐ దర్యాప్తులో వీరిద్దరూ నిర్దోషులుగా తేలారు.

## గంటలో తిరుమల శ్రీవారి దర్శనం... వారం రోజుల పాటు పైలట్ ప్రాజెక్టు

తిరుమలలో భక్తులు గతంలో మాదిరిగా రోజుల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే ఇబ్బంది లేకుండా, గంటలోనే శ్రీవారి దర్శనం కల్పించేలా చేస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఇటీవలే ప్రకటించారు. ఈ క్రమంలో, గంటలో శ్రీవారి దర్శనం కార్యాచరణకు తొలి అడుగు పడింది. వారం రోజుల పాటు చేపట్టే పైలట్ ప్రాజెక్టుకు నేడు శ్రీకారం చుట్టారు. గంటలోపే దర్శనం విధివిధానాలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మొదట భక్తుల ఆధార్ కార్డు నెంబర్, ఫేస్ రికాగ్నిషన్ తీసుకుని రసీదు ఇస్తారు. స్వామివారి దర్శన సమయాన్ని సూచిస్తూ ఒక టోకెన్ కూడా ఇస్తారు. టోకెన్ లో నిర్దేశించిన సమయానికి భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకోవాలి. ఫేస్ రికాగ్నిషన్ స్కానింగ్ అనంతరం వారిని క్యూలైన్ లోకి అనుమతిస్తారు. ఆ విధంగా క్యూలైన్ లోకి ప్రవేశించిన భక్తులు గంటలోపే శ్రీవారిని దర్శించుకుని ఆలయం నుంచి బయటికి వచ్చేస్తారు. ఈ తరహా టోకెన్ల జారీకి టీటీడీ 45 కౌంటర్లు ఏర్పాటు చేయనుంది. సిబ్బందితో పనిలేకుండా ఏఐ టెక్నాలజీని విస్తరించాలని టీటీడీ భావిస్తోంది. నాలుగు విదేశీ సంస్థలు ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ముందుకు రాగా, ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. గంటలోపు దర్శనం పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే... ఈ నెల 24న జరిగే టీటీడీ పాలకమండలి సమావేశంలో ఆమోద ముద్ర వేస్తామని చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

## భూ భారతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ముద్రిస్తుంది. భూ భారతి %–%2024 చట్టానికి అనుగుణంగా రూల్స్ ఫ్రేమ్ చేస్తారు. వాస్తవానికి ఆర్ఓఆర్%–%2020 చట్టానికి సంబంధించి ఎలాంటి రూల్స్‌ను ఇవ్వలేదు. దీంతో ఈసారి పకడ్బందీగా చట్టం ఇంప్లిమెంటేషన్ కోసం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేయనుంది. అసెంబ్లీలో సభ్యుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలన్నింటిని కూడా రూల్స్‌లో వచ్చేలా చూసుకుంటామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. 2, 3 నెలల్లోపే భూ భారతి ఆర్ఓఆర్%–%2024 చట్టంకు సంబంధించిన రూల్స్‌ను తీసుకురానున్నట్లు సీసీఎల్ఏ, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ తెలిపారు. చట్టానికి అనుగుణంగా ధరణి పోర్టల్ పేరు భూ భారతిగా మారుస్తారు. 33 గా ఉన్న మాడ్యుల్స్‌ను 6 కు కుదిస్తారు. అనేక అంశాలను కొత్తగా చేరుస్తారు. భూ భారతి ప్రకారం కొన్నేండ్లుగా గ్రామాల్లో నిలిచిపోయిన జమాబందీ మళ్లీ నిర్వహించాల్సి ఉంటుంది. ఇందుకు గ్రామాల్లో రెవెన్యూ అధికారిని నియమించాల్సి ఉంటుంది. దీనికి దాదాపు నెల పైనే పట్టే అవకాశం ఉంది. అసెంబ్లీలో తొలిసారిగా మంత్రి హోదాలో తాను ఇటువంటి గొప్ప బిల్లును ప్రవేశపెడుతుంటే కళ్లు ఆనందభాష్పాలతో చెమ్మగిల్లుతున్నాయని పొంగులేటి పేర్కొన్నారు. భూ భారతి ఆర్ఓఆర్%–%2024 బిల్లు చర్చలో అధికార పార్టీతో పాటు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొని పలు సూచనలు చేశారు. బిల్లు ప్రవేశపెట్టిన పొంగులేటిని అధికార, ప్రతిపక్ష సభ్యులు అభినందించారు.

## కేటీఆర్ కు వారం రోజుల ఊరట.. విచారణ చేసుకోండి.. అరెస్ట్ అప్పుడే

- మొదటి పేజి తరువాయి

ఆదేశించింది.కేసు కొట్టేయాలన్న కేటీఆర్ వాదనను తిరస్కరించింది. కేసులో విచారణకు ఎవరినైనా పిలవొచ్చని తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 27కు వాయిదా వేసింది కోర్టు. ఫార్ములా ఈ%–% కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఫిర్యాదు మేరకు.. 13(1)(ఏ) రెడ్‌విత్, 13(2) ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 409 రెడ్‌విత్, 120(బి) ఐపీసీ సెక్షన్స్ కింద గురువారం ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసింది. రూ. 55 కోట్లు అక్రమంగా విదేశాలకు తరలించిన ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడి(ఏ1)గా కేటీఆర్‌ను చేర్చింది. రెండో నిందితుడి(ఏ2)గా సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ అర్వింద్‌కుమార్, మూడో నిందితుడి(ఏ3)గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి.లక్ష్మీనర్సింహారెడ్డిని పేర్కొంది

## వర్షాలతో ఉత్తరాంధ్ర అతలాకుతలం

- మొదటి పేజి తరువాయి

విశాఖ జిల్లాలలో కురుస్తున్న వర్షాలు రైతన్నను కోలుకోలేని దెబ్బతీశాయి. అనకాపల్లి జిల్లాలో 56,410 హెక్టార్లలో వరి సాగు చేయగా 21,142 హెక్టార్లలో కోతలు పూర్తయ్యాయి. 15,524 హెక్టార్లలో కోసిన పంటలను కుప్ప వేశారు. 3,038 హెక్టార్లలో రైతులు పనలను కోతలు కోసి ఆరబెట్టారు. వర్షాలకు ఈ పనలన్నీ తడిసిపోయాయి. కొండకర్ల–హరిపాలెం మధ్య రెండు వేల ఎకరాల్లో వరి వర్షాలకు దెబ్బతింది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో అత్యధికంగా వరి సాగు చేశారు. కోతలు, నూర్పిళ్లు చేస్తుండగా వర్షాలు కంటిపై కునుకు లేకుండా చేశాయి. భోగాపురంలో జాతీయ రహదారికి ఆనుకొని మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి పండించిన రైతు నడుపూరి సీతప్పడు రెండ్రోజుల కిందట కోతలు కోసి కుప్పపెట్టారు. ఇంతలో వర్షానికి పంట కొట్టుకుపోయింది. విశాఖ జిల్లాలోని పలు గ్రామాల్లోనూ పొలాలు వర్షార్పణమయ్యాయి.వాయుగుండం శుక్రవారం సాయంత్రానికి చెన్నైకి 370 కి.మీ., విశాఖపట్నానికి 450 కి.మీ., గోపాలపుర్ (ఒడిశా)కు 640 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైంది. దీని ప్రభావంతో శనివారం వర్షాలు తగ్గుముఖం పడతాయని.. కాకినాడ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ వాతావరణ కేంద్రం సూచించింది. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో మూడో నంబరు హెచ్చరికలు కొనసాగుతున్నాయి. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఈనెల 26 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది.

వర్షం కారణంగా కొత్తవలస–కిరండూల్ రైలుమార్గంలో బొర్రా స్టేషన్ సమీపంలో పట్టాలపై బండ రాళ్లు జారిపడ్డాయి. దీంతో విశాఖ నుంచి అరకు వెళుతున్న గూడ్స్ రైలులో ఒక బోగీ పట్టాలు తప్పింది. సముద్ర అలల తాకిడికి విశాఖలో తీరం పలు చోట్ల కోసుకుపోయింది. కోస్టల్ బ్యాటరీ సమీపంలో పార్కు గోడ కూలింది.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సి కె న్యూస్ విశాఖపట్టణం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 20 :** గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా భీమిలి ఆర్డీవో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాము లోపల పరిస్థితిని సమీక్షించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. ఆయన వెంట భీమిలి ఆర్డీవో సంగీత్ మాథూర్ రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ లో పంపాన తన్విక్ జన్మదిన వేడుకలు





**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిది ( రవికుమార్ ) డిసెంబర్ 20 :** విశాఖపట్నం పెదవాల్తేరు పంపాన వంశస్తులు, పంపాన రాజేష్, సుధారాణి దంపతుల ముద్దుబిడ్డ, చిరంజీవి తన్విక్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు, నిరుపేదలకు అన్నప్రసాదం, పంపిణీ .సమాజ సేవకుడు పంపాన ఆనంద్, పద్మావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో, విశాఖపట్నం రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి నందు నిరుపేదలకు, వృద్ధులకు, అనాధలకు అన్నసమర్పణ,అందజేయడంమైనది. ఈ కార్యక్రమం లో నాయనమ్మ, అనంత లక్ష్మి, పెదనాయనమ్మ వరలక్ష్మి, అమ్మమ్మ, ఈశ్వరమ్మ, ఆనంద్, పద్మావతి, దంపతులు, రాజేష్ సుధారాణి దంపతులు, జైశ్రీ, మాధవ్ సోసైటీ నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

## డా" బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలి.

- హెూం మంత్రిగా రాజీనామా చేయాలి.
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** భారత పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రజల కు క్షమాపణ చెప్పాల ని, తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అంబేద్కర్ అనే పేరును అనేక సార్లు సంబోధించాల్సిన అవసరం లేదని దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా ను దేశం క్షమించదని అన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తి దేశంలో బిజెపిని నడిపిస్తుందని, రాజ్యాంగము స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని వారు దుయ్య బట్టారు. రాజ్యాంగంలో తొలగించే పుట్టలో భాగంగానే బిజెపి నేతలు ఇట్లాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు ఆరాధించే దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అట్లాంటి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణమైన చర్యని, దేశం క్షమించదని తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, సున్నం గంగా,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, రాఘవయ్య, చాట్ల శ్రీను, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, ఏస్ . డి .ఫిరోజ్, ఏ.జె.గౌతమి, మచ్చ రమాదేవి,కనక శ్రీ, శాఖ కార్యదర్శులు ఝాన్సీ, ధనలక్ష్మి, రామకృష్ణ, రాధా ఆదినారాయణ తదితరులు, పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉద్యోగ దరఖాస్తుల ఆహ్వానం.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో నడప బడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల ను నుండి బోధన సిబ్బంది పోస్టుల కొరకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

బోధన సిబ్బందిని తాత్కాలిక ఉపాధ్యాయుల (ఔట్ సోర్సింగ్) గా ఉద్యోగ నియామకం చేయటం జరుగుతుందని, బోధన సిబ్బంది గా పని చేయుటకు అభ్యర్థుల యొక్క విద్యార్హతల తో పొందిన మార్కుల ఆధారంగా మరియు డెమో ద్వారా ఎంపిక చేయ బడునని ఆయన అన్నారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ బోధన సిబ్బంది కెమిస్ట్రీ ఆరు పోస్టులు, ఫిజిక్స్ లో ఒక పోస్టు కలదని, ఏదైనా యూనివర్సిటీ నుండి 50 శాతం మార్పులతో సంబంధిత పి.జీ పూర్తి చేసి ఉండాలని, మరియు బి.ఈడి పూర్తి చేసి ఉండాలని, సీ టి ఈ టి. పేపర్ –2 పాస్ లేక టి ఈ టి పాసై ఉండాలని, సీబీఎస్ఈ ఇంగ్లీష్ మీడియం లో బోధించగలిగి ఉండాలని అన్నారు. స్టూడెంట్స్ కౌన్సిలర్ పోస్ట్ లు నాలుగు కలవని, సైకాలజీలో పిజీ చేసి ఉండాలని, లేదా గుర్తించ బడిన యూనివర్సిటీ నుండి గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ లో డిప్లొమా చేసి ఉండాలని, రాష్ట్ర స్థాయిలో లేదా జాతీయ స్థాయిలో ఒక సంవత్సరం పని చేసిన అనుభవం ఉండాలని అన్నారు.

అభ్యర్థులు ఈనెల 21 నుండి 27వ తేదీలోగా ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము (ఆర్ సి ఓ ) ఐటీడీఏ భద్రాచలం నందు స్వయంగా సమర్పించాలని, అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వారి విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన మరియు డెమో ఆధారంగా పోస్టుల వారీగా ఎంపీక చేయ బడునని తెలుపుతూ, ఇతర వివరముల కై ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము (ఆర్ సి ఓ ) ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సంప్రదించాలని, దరఖాస్తులను కార్యాలయ పని వేళల్లో మాత్రమే స్వీకరించ బడునని, ఇంకా ఏదైనా సమాచారం కొరకు 80743 35630 నెంబర్ల కు ఫోన్ ద్వారా తెలుసు కోవాలని ఆయన కోరారు.



## కొత్తగూడెం ఏరియాలో సింగరేణి దినోత్సవ వేడుకలు-వెల్ బేబీ షో పోటీలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 20,** కొత్తగూడెం ఏరియాలోని పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలతో వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నికి డిజిఎం (పర్సనల్), కొత్తగూడెం ఏరియా ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుటుంబ బంధాల పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఏది మంచిదో, ఏది చెడు తెలియజేయాలని అలాగే క్రమశిక్షణతో, మంచి ఆరోగ్యపు అలవాట్ల చిన్నతనం నుండే నేర్పించాలన్నారు. అలాగే ఈ పోటీలలో గెలుపొందిన వారికి 23.12.2024 సోమవారం న ప్రగతి వనం నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని మరియు ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్)తో పాటు డాక్టర్ ఎం




పరుశురాములు, సీనియర్ పిఓ ఎం. మురళి, సేవ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సెక్రటరీలు అనిత, సేవ సభ్యులు మరియు పోటీలలో పాల్గొన్న చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి వార్షిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆయన పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి స్టేషన్ పరిసరాలను క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ముఖ్యమైన నేరాల విషయంలో దర్యాప్తు పురోగతిని డిఎస్పి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ ఎప్పుడు ప్రజల రక్షణనే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు తిరుపతిరావు, ట్రైని ఎస్ఐ కళ్యాణి పాల్గొన్నారు.

## పరివర్తన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి కార్యాలయం నందు శుక్రవారం చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వికలాంగులకు వృద్ధులకు కారు స్టాండ్ అధ్యక్షులు భాష్యం వెంకట రమణయ్య, మానవ హక్కుల జిల్లా కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు వాల్మీకి చేయూత తో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియార్ వహించగా ముఖ్య అతిథులుగా ప్రముఖ హేతువాది డాక్టర్ భాను ప్రసాద్ సామాజిక ఉద్యమ నాయకులు ఈటె రాజేశ్వరరావు మాట్లాడుతూ..... భద్రాచలంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి వికలాంగుల కు వృద్ధులకు పేదలకు తమకు ఉన్న దాంట్లో అందరికీ మానవత్వంతో చేయూతనివ్వడం సాహసంతో కూడిన త్యాగమని అన్నారు. డబ్బు అందరి దగ్గర ఉన్న సేవ గుణం కొందరికే ఉంటుందని రుజువు చేస్తున్న సంస్థ పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అని అన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న మానవతా వాదులు ముందుకొస్తే మరెన్నో కార్యక్రమాలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని, వికలాంగులు వృద్ధులు పేదలు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ సరిపోక అనేక కష్టాలు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ స్వామి, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, సభ్యులు అప్పన దాసు బాబు, ఆళ్ల సత్యనారాయణ, బర్ల జాన్ కుమార్, ఉంగుటూరు వీర రాఘవులు, మర్మ చిట్టిబాబు, వికలాంగులు వృద్ధులు మరియు పేదలు తదితరులు పాల్గొన్నారు


## ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ పనిచేసే వారి పని ఒత్తిడిని గుర్తించాలి.

- ఆర్ఎంఓ సూపర్వైజర్లు వారి పనితీరుపై ఆగ్రహం ఆపాలి.
- మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మహిళా అధ్యక్షురాలు గుండె సుహాసిని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్క్ చేస్తున్న వారిపై పని భారం ఎక్కువ అవుతుంది వారు చేసే పని కాకుండా బాత్రూమ్స్ కూడా క్లీన్ చేయమంటున్నారు శానిటేషన్ వర్క్ చేసేవాళ్లు వాళ్ల వరకు వాళ్లకే ఉంటది కానీ స్కావెంజర్ చేసే పని కూడా వాళ్ళనే చేయ మండటం వలన వాళ్లకి అనారోగ్యానికి గురవుతున్నారు పని భారం ఎక్కువవుతుంది అలాగే మధ్యాహ్నం టైమ్ లో వాళ్లు భోజనం చేయడానికి కానీ వాళ్లు డ్రస్ చేంజ్ చేసుకోవడానికి గని వాళ్ళకి ఒక రూము కానీ ఒక ఏమీ లేదు దీన్ని పరిగణలోనికి తీసుకొని ఆర్ ఎం ఓ సూపర్డెంట్ ఆ రూము కేటాయించాలని కోరారు వర్కర్ లందరికీ జీతాలు రాక నాలుగు నెలలు కాబోతోంది వాళ్ళ ఇంటి కుటుంబ జీవనం గడపలేకపోతున్నారు తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ ని ఒత్తిడి తెచ్చి వారికి నెలసరి జీతాలు వేపించేలా చేయాలి . ఈ కార్యక్రమంలో జిల్లా దేపంగి రమణయ్య మాదిగ ఎం ఎస్ పి తేల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి రావులపల్లి ఈశ్వరయ్య భద్రాచలం సీనియర్ నాయకులు కనుక శ్రీనివాస్ తోకల దుర్గాప్రసాద్ బొక్కా రాంబాబు వి హెచ్ పి ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు




## ఆన్లైన్లో యాప్స్ లో పెట్టుబడి పెట్టి మోసపోవద్దు




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ షౌకత్ అలి డిసెంబర్ 20:** ఆన్లైన్ ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టొద్దని మోసపోవద్దని బూర్గంపహడ్ ఎస్సై రాజేష్ అన్నారు .ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బూర్గం పహాడ్ మండల వ్యాప్తంగా చాలామంది ఇటీవల కాలంలో ఆన్లైన్ యాప్ లలో పెట్టుబడి పెడుతున్నారని తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన వస్తుందని అత్యాశ పడుతున్నారని తమ దృష్టి కి వచ్చిందని అన్నారు. ఎక్కువ డబ్బులు ఆశ చూపించి మోసం చేసే అవకాశం ఉందని ఎవరు కూడా అలాంటి యాప్ లలో పెట్టుబడి పెట్టొద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ళు ఇలాంటి యాప్ల ద్వారా మీ వ్యక్తిగత వివరాలను సేకరించి తర్వాత మీ ఖాతాల్లోని డబ్బులు మళ్లించి అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ అప్రమత్తతో జాగ్రత్తగా విహరించాలని వారు కోరారు. బ్యాంకు లింకులతో కూడిన మెసేజ్లు వాట్సాప్ లో వచ్చిన తొందరపడి ఆ లింకులను టచ్ చేయొద్దని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు పోలీసులమని చెప్పి మీరు ఆఫీస్ లో ఉన్నారు ఈ కేసులో ఉన్నారని ఈ బెదిరించి డబ్బులు పంపాలని బెదిరించిన బెదిరించిన అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి సమాచారాన్ని అడిగినట్లయితే అలాంటి వారి పట్ల జాగ్రత్తగా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

# ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో నీతి అయోగ్ సీఈవో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 20,**
ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 112 ఆకాంక్షిత జిల్లాలు మరియు 500 ఆకాంక్షిత మండలాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జరిగినటువంటి సంపూర్ణత అభియాన్ కార్యక్రమాలను అన్ని ఆకాంక్షిత జిల్లాలు మరియు ఆకాంక్షిత మండలాలు విజయవంతంగా పూర్తి చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా, వైద్యం,ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాలలో ఇచ్చినటువంటి లక్ష్యాలను సంపూర్ణంగా సాధించగలిగాము అని తెలిపారు. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలని అన్ని ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆకాంక్షిత జిల్లాల మరియు మండలాల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండలమైన గుండాల లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా చేపట్టే అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు మరియు యాస్పిరేషన్ బ్లాగ్ ప్రోగ్రాం ఫెలో నవనీత్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ పై అవగాహన



**పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం, డిసెంబర్ 20, సి కె న్యూస్.**
ఈరోజు గంగవరం మండలం కలగటూరు గ్రామం నందు, సబ్ యూనిట్ అధికారి జయశంకర్ అనుమానిత డెంగ్యూ కేసుల వివరములను గ్రామమునందు వాకబు చేయడము జరిగినది.ఇందులో భాగంగా గ్రామమునందు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది, పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో, వీధులలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, అలాగే గ్రామ ప్రజలకు రోడ్డుమీద మురికి నీటిని వదలరాదని, సర్పంచి ద్వారా అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రెటరీ వైద్యశాఖ పాల్గొనడం జరిగినది.ఇందులో భాగంగా సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మాట్లాడుతూ...దోమలు నిల్వ ఉండకుండా ఇంటి లోపల ఇంటి బయట శుభ్రముగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ ప్రక్కల గాజు పెంకులు, టైర్లు ,నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే, వర్షాకాలం కావున కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని రోడ్లపై అమ్మే తినుబండారాలు తీసుకోరాదని, ఆహారపు పాత్రలపై తప్పక మూతలు పెట్టాలని, అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే ను పాటించాలని ,నీటి నిల్వలను శుభ్రము చేసి తర్వాత కొత్త నీటిని పట్టుకోవాలని ,అలాగే కుళాయిలలో నీళ్లు పట్టుకునప్పుడు కావలసినమేర పట్టుకుని, గేటు వాలు ఉపయోగించాలని తెలియజేశారు.అలాగే, సాయంకాలము 6 గంటల లోపల తలుపులని మూసుకోవాలని, వీలైనచో వేపాకు పొగ వేసుకోవాలని, మంచినీటి నిల్వలలో దోమలు గుడ్లు పెట్టకుండా జాగ్రత్త వహించాలని, దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా డెంగ్యూ మొదలగు వ్యాధులు వచ్చు అవకాశము ఉన్నది.కావున ప్రజలందరూ....అప్రమత్తంగా ఉండి, దోమ కాటు నుండి పరిరక్షించుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ జే శ్రీనివాసులు ,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ జయశంకర్ ,జ్యోతిశ్వర్ మరియు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వలస కూలీ రైలు ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపు

- నచ్చచెప్పి క్రిందికి దించిన స్టేషన్ మాస్టర్




**డిసెంబర్ 20, ( సీ కే న్యూస్ ) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ఉన్నటువంటి ( వడియారం) రైల్వేటేషన్లో జార?ండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి నిలుచున్న రైలుపై ఎక్కి హై టెన్షన్ కరెంటు వైర్లను పట్టుకొని ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలకు బెదిరింపుకు పాల్పడ్డాడు ఇది గమనించిన స్టేషన్ పాయింట్స్ మెన్ దేవేందర్, అతని లెక్క చెప్పి చాకచక్యంగా కిందికి దింపడంతో ప్రమాదం తప్పింది

# కట్ట మైసమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులకు భూమి పూజలు.



- నిర్వహించిన సింగరేణి సివిల్ అధికారులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కొండాపురం సిఎస్ పి నుండి బి టి పి ఎస్ వరకు కొనసాగుతున్న రైల్వే ట్రాక్ నిర్మాణ పనులకు కట్ట పై అడ్డుగా వచ్చిన కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు శుక్రవారం నాడు సింగరేణి అధికారులు రైల్వే ట్రాక్ నిర్మాణ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి లాంచనంగా దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏరియా సింగరేణి సివిల్ డి వై ఎస్ సి పాత్రుడు మాట్లాడుతూ ముప్పయి ఏళ్ల క్రితం సింగరేణి రైల్వే ట్రాక్ కట్టపై కాంటాక్ట్ కార్మికులు నిర్మించుకున్న భక్తి శ్రద్ధలతో నిత్యం పూజలు అందుకునే కట్ట మైసమ్మ దేవాలయాన్ని నూతన రైల్వే ట్రాక్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తరలింపు తప్పనిసరి కావటంతో ప్రధాన రహదారికి రాకపోకల కు ఇబ్బంది లేకుండా పాత దేవాలయం సమీపంలోనే సింగరేణి రైల్వే ఖాళీ స్థలంలో ఎవరికి ఇబ్బంది లేని విధంగా భద్రతను ఆధ్యాత్మికతను దృష్టిలో ఉంచుకొని దేవాలయం పునర్నిర్మాణ పనులు భూమి పూజ నిర్వహించామని ఆలయం పూర్తయిన వెంటనే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని తరలిస్తామని తెలిపారు. నిర్మాణ పనుల్లో అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన పూజలు నిర్వహించామని తెలిపారు. ఏరియా జిఎం దుర్గం రామచందర్ ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు పనులు వేగవంతం చేశామని. ఆలయ తరలింపు నిర్మాణ పనులకు అన్ని విధాలుగా ఎంతగానో సహకరిస్తున్న రైల్వే ట్రాక్ కాంట్రాక్టర్ నిర్వాహకులు శ్రీనివాస్ కి సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అని హంగులతో ఆలయం నిర్మిస్తామని ఆయన కాంటాక్ట్ కార్మికులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ డివైసీ పాత్రుడు, సూపర్వైజర్స్ ఎన్ నవీన్ కుమార్, వి. రవి వర్మ సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ రైల్వే సైడింగ్ మేట్స్ గ్యాంగ్ మెన్స్ ఏ. మంగీలాల్, కె రవికుమార్, కె వీర్రాజు, వి శంకర్ నాయక్, ఎం సాంబశివరావు, ఎం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ వందేళ్ళ ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుందాం.

- డివిజన్ వ్యాప్తంగా ర్యాలీలు, ప్రదర్శనలు.
- రావులపల్లి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**సిపిఐ శతాబ్ది ఉత్సవాన్ని ఆనంద భరిత వాతావరణంలో జరుపుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు.
శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ డిసెంబర్ 26 నాటికి భారత్ లో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని అన్నారు. ఈ శతాబ్ది కాలంలో ఎన్నో కష్టనష్టాలు, అంతకుమించిన త్యాగాలను పార్టీ శ్రేణులు చేశాయని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తొలినాళ్ల నుండి నేటి వరకు సిపిఐ ఎనలేని పోరాటాలు చేసిందని, కార్మికుల పక్షాన నిలబడుతూ కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర వినూత్న ఉద్యమాలు నిర్వహిస్తోందని అన్నారు. కమ్యూనిస్టు లు అవసరత దేశానికి ఉందని అనేకమంది నాయకులు బహాటంగా ప్రకటిస్తుండటం కమ్యూనిస్టు పార్టీ సేవలకు నిదర్శనమని అన్నారు. భూమికోసం భుక్తి కోసం పీడిత జనాంగాల విముక్తి కోసం చేసిన అనేక పోరాటాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్టీ శ్రేణులు ముందుండి నడిచాయని . భారత దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, మరో వందేళ్లు కూడా చెక్కుచెదరకుండా పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు, 26వ తేదీన భద్రాచలంలో, 27న దుమ్ముగూడెం లో, 28న చర్లలో భారీ ర్యాలీలు, ఎర్రజెండా ప్రదర్శనలు ఉంటాయన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, ఎస్ వి ఎస్ నాయుడు, వెంకన్న, మహేష్, సత్యానంద్, రామారావు, శ్రీనివాస్, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బక్క కొమరయ్య కు నివాళులు అర్పించిన టి బి జి కె యస్ నాయకులు



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 19,**
మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలోని మణుగూరు ఓ. సి నందు యం. వి డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న టి బి జి కె యస్ నాయకులు బక్క. సుధాకర్ యాదవ్ తండ్రి బక్క.కొమరయ్య ఈ నెల 11 న స్వర్గస్తులైనారు. శుక్రవారం నాడు మృతుడి దశదిన కర్మలు వారి స్వగృహం రాజుపేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగేల్లి తో పాటు మణుగూరు ఓ. సి టి బి జి కె యస్ నాయకులు హాజరై బక్క కొమరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్రమైన ఆత్మ కు శాంతి చేకూరాలని వారంత భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ, రమేష్, వినోద్, భాస్కర్, డాక్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలి.

**డి ఆర్ డి ఓ విద్యా చందన.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** జిల్లాలో ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలని డి ఆర్ డి ఓ విద్యాచందన అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలపై మండల ఏపీఎం లో మరియు సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా డి ఆర్ డి ఓ విద్యా చందన మాట్లాడుతూ గ్రామాల్లోని అన్ని అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. మహిళా గ్రూపులను, గ్రూపుల లోని మహిళలను ఎంపిక చేసి వారి సామర్థ్యం, ఆసక్తి ప్రకారం వారికి పథకాలు అమలు చేయాలని అని అన్నారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే లాగా కార్యక్రమాలు ఉండాలని, అన్ని మహిళా గ్రూపులు కచ్చితంగా క్రియాశీలకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మహిళా సంఘం అభివృద్ధి చెందేలా వ్యాపార అంశాలపై వారికి చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా మహిళా సంఘ సభ్యురాలిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘంలో లేని మహిళలను గుర్తించి వారిని మహిళా సంఘాలలో వేరే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సి. ఐ. యఫ్ బ్యాంక్ లింకేజ్ పూర్తి చేయాలన్నారు. ఏపీఎంలు మరియు సీసీలు వారి నెలవారి లక్ష్యాలను 100% సాధించాలని డి ఆర్ డి ఓ విద్యాచందన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ, శ్రీనిధి రీజనల్ మేనేజర్, డీపీఎంలు మరియు ఏపీఎంలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

- సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం తీపి కబురు చెప్పాలి
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి, అధికార ప్రతినిధి ఎస్ రమేష్ కి వినతి పత్రం అందజేత

**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 19,**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పై కమిటీ ఆదేశాల లో భాగంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి, అధికార ప్రతినిధి ఎస్ రమేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని 2013లో కమిటీ ఆదేశాలు జారీ చేసినప్పటికీ సింగరేణి వ్యాప్తంగా అవి అమలు కావడం లేదని ఫలితంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం స్పందించి సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ముప్పయి వేల మంది అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు తీపి కబురు చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా 2024 వరకు పిఎఫ్ లెక్కలు చూపాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ వర్కర్లకు కేటాయించాలని, ఓబి వర్కలను ఆపరేటర్లుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని, పటిష్ట రక్షణ చర్యలు అమలు చేయాలని, ప్రమాదంలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఉపాధి కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నల్లా రమేష్, ఆంగోత్ మంగీలాల్, కుంట గురుమూర్తి, గోవింద నాగేశ్వరరావు, ఎస్.కె రజబ్ అలీ, ఎం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 28 వ తేదీన మణుగూరు లో జరుగు నియోజక వర్గ జనరల్ బాడి సమావేశాన్ని జయప్రదం చేయాలి

- బి అయోధ్య
- (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 19,** ఈ నెల 28 వ తేదీన మణుగూరు లో సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ జనరల్ బాడి సమావేశాన్ని జయ ప్రదం చేయాలని,దీనికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సిపిఐ పార్టీ కార్యాలయ%శీ%లో మండల,పట్టణ కౌన్సిల్, ముఖ్యుల సమావేశం జక్కుల రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ.... పేద ప్రజల హక్కుల కోసం,వారిశంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నే వానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధపరాటం నడిపి,వేలాది ఎకరాల ను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని,ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని,వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు. ఇది అజరామరమని, దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వారికి అండగా పోరాడుతూనే ఉంటుంద ని దీనికోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీ పుట్టినరోజును పండుగ దినంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 28న జరుగు జనరల్ బాడీ సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం

మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి,, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి లు మాట్లాడుతూ.. డిసెంబర్ 26 న గ్రామాలలో పార్టీ జెండా లు ఎగురవేయాలని,28 న జరుగు పార్టీ పార్టీనియోజక వర్గ జనరల్ బాడి సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగ0 మోహన్ రావు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్‌లి తదితరులు మాట్లాడారు. జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్, ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి కమిసేట్టి రామారావు, లక్ష్మయ్య, ఏఐటియుసి గౌరవాధ్యక్షులు తోట రమేష్ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు బోలగాని సమ్మక్క ఉపాధ్యక్షురాలు కావ్య రెడ్డి సుజాత , లక్ష్మి, ఆగమ్మ గిరిజన సమైక్య మండల కార్యదర్శి వజ్రా వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు కనితి సత్యనారాయణ, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తూపుడు శ్రీను, సురేందర్ రెడ్డి, తాతారావు, కార్యవర్గ సభ్యులు ఆదర్ల రాములు,, కన్నెబోయిన ప్రసాద్, పులిగల రమేష్, భీమరాజు కృష్ణ, లింగస్వామి, చల్ల కాంతారావు,నోముల రవి,, ఎస్ డి ఉమర్, బోసెట్టి సంపత్ ,ఆదర్ల సురేందర్, లక్ష్మారెడ్డి, మరియు శాఖ బొజ్జ సదానందం కార్యదర్శిలు ముఖ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పెదవుతున్న పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన నాగా సీతారాములు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** యువత క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. శనివారం పాల్వంచ కెటీపిఎస్ టీఆర్సి క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న నాగా సీతారాములు సింగరేణి జిఎం కొండ శ్రీనివాస్, డివైఎస్ఓ పరంధామ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్ లతో కలిసి అండర్- 15 బాలురు, బాలికలు, అండర్-19 బాలురు, బాలికల విభాగాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. మానసిక, శారీరక ఆరోగ్యం కోసం తరచుగా క్రీడల్లో పాల్గొనడం ఉత్తమం అన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి రోగాలను దూరంగా ఉంచుతుందన్నారు. అనేక రోగాల నుంచి మనిషిని దూరం చేసి మానసిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలో పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా చేయడంలో తల్లితండ్రులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వతహాగా ఫుట్ బాల్ ఆటగాడైన సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందుందని ఆయన అన్నారు. క్రీడా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ సెక్రటరీ నరేష్, భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంటూరి రవికుమార్, కార్యదర్శి సావిత్రి, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యుగంధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు యనమదల వేణుగోపాల్, యుగంధర్, కరీమ్ పాషా,జయప్రకాష్ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఊరు..వాడ మతసామరస్యం వెల్లివిరియాలి.

- సమాజహితం కోసం కలిసి ముందుకెళదాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** ప్రజాసామ్య భారత దేశంలో కులమతాలకతీతంగా అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకొని ఐక్యతను చాటాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఫాస్టర్ల సంఘాల సహకారంతో బైబిల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం ప్రధాన రహదారిలో 'వాకింగ్ క్రిస్మస్ ర్యాలీ'ని నిర్వహించారు. ర్యాలీ ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అనాదిగా కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను కొందరు స్వార్థ రాజకీయాల కోసం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం, ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు.



ప్రతిఒక్కరు సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. వచ్చే క్రిస్మస్ పండుగను క్రైస్తవ కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చర్చిలవద్ద కలవాల్సిన సదుపాయాలను అధికారులు కల్పిస్తారని తెలిపారు.

# రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర ప్రభుత్వ హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసన



**సి కె న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్, (షౌకత్ అలి) డిసెంబర్ 20:** బూర్గం పహాడ్ మండల కేంద్రంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు నిరసనగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బూర్గంపహాడ్ ప్రధాన కూడలీలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనోవాద భావజాలం కలిగిన మతతత్వ బిజెపి నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత పట్ల చేసిన వ్యాఖ్యలపై అదేవిధంగా రాజ్యసభ వేదికగా దేశ ప్రజల కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షాపు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు తాళ్లూరి చక్రవర్తి జిల్లా నాయకులు చల్లా వెంకట్ నారాయణ నియోజకవర్గ నాయకులు కనితి కృష్ణ పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తలకొల శిరీష రెడ్డి మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కన్నెపల్లి శివ మైనార్టీ సెక్రటరీబిహారి బాబా, నాయకులు కావటం వెంకట్రామిరెడ్డి కన్నెపల్లి బేబీ, తేజావత్ దేవి, నాగిరెడ్డి, మాధవరెడ్డి, చోటే ,పాష ,దేగల తిరుమల రావు, కేసుపాక మహేష్ ,పుట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి కి ఘనంగా పంచామృతాభిషేకము.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు శుక్రవారం ను పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతముల తో వైభవముగా అభిషేకము నిర్వహించ బడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు



స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి, భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# కొన ఊపిరితో ఉన్న తల్లి బిడ్డల"ప్రాణాలు"కాపాడిన వైద్యులు.

**అభినందించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**సీ కే న్యూస్ భద్రాచలం ప్రతినిధి,డిసెంబర్ 20,** ప్రసవ వేదనలో భద్రాచలం ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చి మూర్ఛ కి లోనై, అపస్మారక స్థితిలో కొన ఊపిరితో బిడ్డకు జన్మనిచ్చి సుమారు వారం పాటు వెంటిలేటర్ పై ఉన్న తల్లికి, అపస్మారక స్థితిలో పుట్టిన బిడ్డకి ఊపిరి అందించిన భద్రాచలం వైద్యులు మరియు వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అభినందనలు తెలిపారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది చూపించిన శ్రద్ధ పట్ల హర్షం వ్యక్తం చేశారు.



వివరాల్లోకి వెళ్తే చర్ల మండలం రాళ్లపురం గ్రామానికి చెందిన 39 ఏళ్ల కుంజం ముయ్యమ్మ, ఈనెల 11 వ తారీఖున ప్రసవం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆమెకి తరచుగా తొమ్మిది మార్లు మూర్ఛ రాగా, అధిక రక్తపోటుతో అపస్మారక స్థితికి చేరుకుంది. ఈ పరిస్థితుల్లో మందులకు కూడా మూర్ఛ తగ్గకపోవటం తో తల్లిని సంరక్షించుట లో భాగంగా వైద్యులు ఆపరేషన్ చేసి బిడ్డను డెలివరీ చేశారు. పుట్టిన బిడ్డ కూడా విగత జీవిగా పుట్టగా, భద్రాచలం వైద్యులు శ్రమించి ఆ బిడ్డకు ప్రాణం పోశారు. అపస్మారక స్థితిలో ఉన్న తల్లిని సైతం వెంటిలేటర్ పై ఉంచి వారం పాటు చికిత్స అందించారు. ఈనెల 19వ తారీఖున ఐసీయూ నుండి తల్లి బిడ్డలను క్షేమంగా డిస్చార్జ్ చేశారు.

ఈ క్రమంలో ఎంతో శ్రమించి తల్లిని బిడ్డని కాపాడి ఊపిరి పోసిన ప్రసూతి వైద్యులైన డాక్టర్ ప్రమీల, డాక్టర్ సాత్విక మరియు మత్తువైద్యులైన డాక్టర్ నిఖిత మరియు పిల్లల వైద్యులైన డాక్టర్ మౌనిక, డాక్టర్ విజయ రావులను మరియు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకృష్ణ లను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు లో ఏజెన్సీ ప్రాంతంలో మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యులను సూచించారు. ఆసుపత్రుల రోగుల చికిత్స దృష్ట్యా ఎటువంటి అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమీక్షించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి రవీందర్ రెడ్డి



**సి కె న్యూస్, పినపాక వర్గం డిసెంబర్ 19,** అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి వార్షిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆయన పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి స్టేషన్ పరిసరాలను క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ముఖ్యమైన నేరాల విషయంలో దర్యాప్తు పురోగతిని డిఎస్పి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ ఎప్పుడు ప్రజల రక్షణనే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు తిరుపతిరావు, ట్రైని ఎస్ఐ కళ్యాణి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలి



**వేములపల్లి సికె న్యూస్ డిసెంబర్ 20**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామ బూత్ అధ్యక్షులు గా కోడి రెక్క రవి, ఆలకుంట్ల మహేష్, ఈట మహేష్, పెదమాం నాగరాజ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా(%దీజీవీ% )జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ మాట్లాడుతూ గ్రామంలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కూడా కష్టపడాలని రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామంలో తప్పక విజయం సాధిస్తామని, గతంలో పార్లమెంటు ఎలక్షన్లో ఎక్కువ ఓట్లు వచ్చిన గ్రామంగా మండలంలో నిలిచింది అని ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యాచరణ వివరించారు త్వరలోనే పూర్తి కమిటీలు నియమించాలి వారిని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, బిజెపి మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, మండల సీనియర్ నాయకులు లవయ్య, ఇరుగుదిండ్ల నరేష్, పెద్దమా వెంకటేశ్వర్లు, కుంచం మహేష్, సతీష్,నాగరాజు, మధు, కళ్యాణ్, లింగయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# బునాది గాని కాల్వకు 266 కోట్లు కేటాయించినందుకు.

**సీఎం రేవంత్ రెడ్డికి. మంత్రి వర్గానికి ఎమ్మెల్యే కి పాలాభిషేకం.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో. గౌరవ శ్రీ కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.

వలిగొండ మండల ప్రజల చిరకాల వాంఛ బునాది గాని కాలువకు 226.65 కోట్లు మంజూరు చేసిన. తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడి ప్రాంతం ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య.వేముల వీరేశం. మందుల సామెల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు పాలాభిషేకం నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని మీడియా ద్వారా పాశం సత్తిరెడ్డి. పాశం స్వామి.పలుసం సతీష్ గౌడ్.మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చిరకాల వాంఛ మండల పరిధిలోని దాదాపు 15 చెరువుల వరకు నీళ్లు ఉండే సౌలభ్యం వలన ఇక్కడి ప్రాంత రైతులు.వందల ఎకరాలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని.ఇది మొదటగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఈ బునాది గాని కాలువ ప్రారంభోత్సవం జరిగి కొంత మేరకు పనులు జరిగినాయి.

గత టిఆర్ఎస్ పాలన 10 సంవత్సరాలలో ఏనాడు నిధులు కేటాయించి పూర్తి చేయలేదని దీని గురించి పట్టించుకోలేదని.మళ్లీ ఇప్పుడు తెలంగాణలోకాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాతనే ఇక్కడి ప్రాంతం ప్రజలను దృష్టిలో



పెట్టుకొని ఇక్కడి రైతుల కష్టాలను అర్థం చేసుకొని. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో మంత్రివర్గం మరియు ఇక్కడ ఎమ్మెల్యేల సహకారంతో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు ఇక్కడ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాట్లాడినారు.

# బునాది గాని కాల్వకు 266 కోట్లు కేటాయించినందుకు. సీఎం రేవంత్ రెడ్డికి. మంత్రి వర్గానికి ఎమ్మెల్యే కి పాలాభిషేకం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 20.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో. గౌరవ శ్రీ కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.

వలిగొండ మండల ప్రజల చిరకాల వాంఛ బునాది గాని కాలువకు 266.65 కోట్లు మంజూరు చేసిన. తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడి ప్రాంతం ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య.వేముల వీరేశం. మందుల సామెల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు పాలాభిషేకం నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని మీడియా ద్వారా పాశం సత్తిరెడ్డి. పాశం స్వామి.పలుసం సతీష్ గౌడ్.మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చిరకాల వాంఛ మండల పరిధిలోని దాదాపు 15 చెరువుల వరకు నీళ్లు ఉండే సౌలభ్యం వలన ఇక్కడి ప్రాంత రైతులు.వందల ఎకరాలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని.ఇది మొదటగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఈ బునాది గాని కాలువ ప్రారంభోత్సవం జరిగి కొంత మేరకు పనులు జరిగినాయి.



గత టిఆర్ఎస్ పాలన 10 సంవత్సరాలలో ఏనాడు నిధులు కేటాయించి పూర్తి చేయలేదని దీని గురించి పట్టించుకోలేదని.మళ్లీ ఇప్పుడు తెలంగాణలోకాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాతనే ఇక్కడి ప్రాంతం ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడి రైతుల కష్టాలను అర్థం చేసుకొని. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో మంత్రివర్గం మరియు ఇక్కడ ఎమ్మెల్యేల సహకారంతో నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు ఇక్కడ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు. నూతి రమేష్ రాజు వాకిటి అనంతరెడ్డి పాశం స్వామి బద్ధం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈ తాప రాములు.మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి బత్తిని సహదేవు బత్తిని సత్యనారాయణ మార్కెట్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి ఇక్కుర్తి స్వామి పులిపాలుపుల రాములు గౌడ్ రేకాల ప్రభాకర్ గౌడ్ రసూల్ కాసుల వెంకన్న పలుసం సతీష్ గౌడ్ పాలకూర్ల వెంకటేశం పాల్గొన్నారు.

# 21 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ లోఉ 10 గం లకు జరిగే న్యాయ విద్యార్థుల రాష్ట్ర 2వ సదస్సును జయప్రదం చేయాలి

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 20. న్యాయ విద్యార్థులు పౌర సమాజం- రాజ్యాంగం -అనే అంశంపై ఈనెల 21న సుందర విజ్ఞాన కేంద్రంలో జరిగే న్యాయ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు)రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు చదువుతోపాటు వృత్తిలోని, సమాజంలోని ,రాజ్యాంగంలోని, మెలకువలు నేర్చుకోవాలని న్యాయవిద్యతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకొని వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆయన కోరారు నేడున్న పరిస్థితుల్లో రాజ్యాంగానికి ఎదురైన సవాళ్లు వాటి పట్ల న్యాయ విద్యార్థులు అడ్వకేట్స్ వహించాల్సిన పాత్ర గురించి చర్చించడం జరుగుతుందని న్యాయ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ ఈ సదస్సుకు ఐలు సుప్రీంకోర్టు అడ్వకేట్ ఐలు ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ విశ్రాంత ప్రొఫెసర్ జి మోహన్ గోపాల్, తదితరులు పాల్గొని విషయాలపై చర్చించడం జరుగుతుందని న్యాయ విద్యార్థులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ సోమయ్య, పాల్వంచ జరుగుతయ్య, తడ్క మోహన్, సహాయ కార్యదర్శి సిస శ్రీనివాస్ ,బోల్లెపెల్లి కుమార్,చింతల రాజశేఖర్ రెడ్డి, బోడ్డు కిషన్ ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి నూతన డైరీల వితరణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శుక్రవారం న్యాయ వాదులకు నూతన డైరీలు-2025 వితరణ చేశారు. సుమారు 200 న్యాయ వాదులకు అందించారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కి సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ఆర్ రవిచంద్ర, సాధిక్ పాష,దూదిపాల రవికుమార్,ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులుకి పితృవియోగం



చేగుంట డిసెంబర్ 20 (సి.కె న్యూస్ ) చేగుంట:మెదక్ జిల్లా, చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కోశాధికారి మరియు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తొడుపునూరి రాజు వాళ్ళ నాన్న తొడుపునూరి శంకరయ్య ఈరోజు మధ్యాహ్నం స్వర్గస్తులయ్యారు. అలాగే వారి యొక్క అంతిమ యాత్ర శనివారం 10 గంటలకు వారి స్వగృహం నుండి మొదలవుతుంది. వారి కుటుంబ సభ్యులు శోకసప్త హృదయాలతో కన్నీరు పర్యాంతం అయినారు. వారి కుటుంబ సభ్యులను పలువురు పెద్దలు, కెమిస్ట్ సోదరులు పరామర్శించినారు.

# కలెక్టర్ మానవత్వం పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం



సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు డుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని ఆడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ. 1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి .

- అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలి : ప్రజా సంఘాల డిమాండ్ .
- ప్లకార్డులతో నిరసన, దిష్టిబొమ్మ దహనం.



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీ ఎ జి స్ )రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లో డిమాండ్ చేశారు.

అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రం లో ఆదివాసీ గిరిజన సంఘం, ఐద్వా, డైఫీ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించిన అనంతరం దామోదర్ మాట్లాడుతూ..

హోమ్ మంత్రి అమిత్ షా రాజీనామా చేయా లని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది అంబేద్కర్కై మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొన సాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాల వారికి జరిగిన అవ మానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయన్నారు.

అమిత్ షా, బీజేపీ నేతలు ఆలోచనలు కులతత్వంతో కూడుకున్నవని, రాజ్యాంగం పట్ల వారికి గౌరవం లేదని మరోసారి రుజువైందని అన్నారు.

ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తోందన్నారు.

ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బచ్చల సౌమ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కృష్ణ బాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పూనెం కృష్ణ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పెదం రమాదేవి,జెజ్జరీ ఆదినారాయణ,సీత తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ భక్తి గీతాల పోటీ.



సీ కే న్యూస్ భద్రాచలం ప్రతినిధి,డిసెంబర్ 20, భద్రాచలం గాంధీనగర్, జగదీష్ కాలనీ భద్రాచలం నందు గల ఆనంద్ పాల్ ట్రస్ట్ నందు తెలంగాణ రాష్ట్ర స్టేట్ క్రిస్టియన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో పాటలు పోటీలు జరిగాయి క్రిస్టియన్ రైట్స్ బిషప్ డాక్టర్ ఆనంద్ పాల్ ముఖ్య అతిథిగా పాల్గొన గా పాస్టర్ పాస్టర్ నవీన్ లాజరస్, శైలజ స్టీవెన్ పాల్, దాస్ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పాటల పోటీలో పాల్గొనే పలు అభ్యర్థులు విచ్చేసి పోటీలో పాల్గొనగా హయ్యర్ లెవెల్ కాంపిటీషన్ కి సెలెక్ట్ అయిన సింగర్స్ కి విషపు ఆనంద్ పాల్ చేతుల మీదుగా అర్హత సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో రాజమండ్రి, కుకునూరు, అశ్వరావుపేట, వరంగల్, భూపాలపల్లి, కొత్తగూడెం తెలంగాణ ఆంధ్ర చతిస్గడ్ రాష్ట్రాల నుంచి పాల్గొని అర్హత పొందిన పలువురికి వాళ్ళకి హయ్యర్ లెవెల్ పోటీలకు అర్హులయ్యారు ఈ పోటీలలో, కార్యక్రమంలో పాల్గొన్న వారు నరేష్, దేబోరా, రాజకుమారి, మీనా, రమేష్, అరవింద్, హనీ కృషి పండిట్, .సతీష్, రాణి, మెర్సీ గ్రేస్, ఎస్ కృపమ, నవీన సతీష్, మౌనిక రాధమ్మ, శైలజ, మల్లికార్జున్, జిల్లా బిపిన్ కుమార్, కృపారావు, జూలయ అనేకులు పాల్గొనగా, హయ్యర్ లెవెల్ కాంపిటేషన్ను త్వరలో అనౌన్స్ చేస్తామని ? 10,116/-, బహుమానం తో పాటు ?60.000/- రూపాయల విదేశీ ప్రయాణం ఉన్నాయని నిర్వాహకులు రాజు తెలియజేశారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం



డిసెంబర్ 20 ( సీ కే న్యూస్ ) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని వెనుక తాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జె.సరిత టీచర్, నరసింహా చారి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం కు ఏ ఏ పి సి చైర్‌పర్సన్ మంజుల సోమ్లా,మాజీ సర్పంచ్ స్వాతి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడు వి.కనకయ్య , జ్యోతి, అంగనివాడి టీచర్ మంజుల గ్రామస్తులందరూ హాజరైనారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కనుకయ్య మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీలు సహజం, అందులో ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గొప్పదని అన్నారు, గురువులను తాను చెప్పిన పాఠశాలలో విద్యార్థులు తమ ఎల్లప్పుడు గుర్తించుకుంటారని ఆయన అన్నారు,విద్యార్థి తాను ఒక మంచి ఉదలో ఉన్నప్పుడు సార్ నేను మీ పూర్వ విద్యార్థిని అన్నప్పుడు ఆ ఉపాధ్యాయుడు యొక్క సంతోషం వెలకట్ట లేము అని ఈ సందర్భంగా అన్నారు

# చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం**

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, డిసెంబర్ 20: అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు.

పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు %ట్రీజూం://ఖ్రుతీఖు.షఎు.స్త్రశీజ.ఱఅ%/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ వి ఎస్ ప్రకాశరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పల్లి శ్రీనివాసులునాయుడు మరియు అర్జునరావు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 20 :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్ వి ఎస్ ప్రకాశరెడ్డి కి శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు. ఏపీ జె యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాసులునాయుడు. శుక్రవారం ప్రకాశరెడ్డి నివాసంలో ఆయను కలిసి దుశాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం బిజెపి నాయకులు ప్రసాద్. విశాఖ సౌత్ బిజెపి సోషలమీడియా కన్వీనర్ పి అర్జునరావు లు పాల్గున్నారు.

## నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటి%శీ% చనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 9 గంటలకు కల్లూరు చేరుకుంటారు. అక్కడ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ పథకం మోడల్ ( నమూనా ) గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ఓ ప్రకటన వెలువడింది.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, డిసెంబర్ 20:** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవిఎం గదులలో ఎక్సాస్ట్ ఫ్యాన్ ఉన్న ప్రదేశంలో బయటి వైపు మెస్ జాలి ఏర్పాటు చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో చెత్త చేరకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఎం. పార్టీ ప్రతినిధి ప్రభాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి కె. ఉమా శంకర్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హుస్సేన్,
అధికారులు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో సేవలు భేష్

- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి
- విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పటమే లక్ష్యం
- మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్
- ప్రభుత్వ పాఠశాలలో తిధి భోజనం

**భద్రాద్రి కొత్తగూడెంసికె న్యూస్ ప్రతినిధి,** రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పని తీరు ఎంతో ఉత్తమముగా ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిధి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో బడికి హాజరై విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పించాలని అంతేకాకుండా వారికి సమాజంలో జరిగే మంచి చెడులపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మండలం విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం ఆరోగ్యాన్ని బలాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. సమతుల్య ఆహారాన్ని అందించేలా ప్రతినెలా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుదయాల్ తెలిపారు.

తర్వాత పాఠశాల సకల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులంతా కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కొత్తగూడెం మండలంలో మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించే బీద మహిళలను గుర్తించి వారికి నూతన వస్త్రాలను విద్యాశాఖాధికారి యం.ప్రభుదయాల్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించే మహిళా మణులు పాల్గొన్నారు.

# ప్రేమ కథ హత్యకు దారితీత 15 మందికి జైలు శిక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** 15 మందికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా... 2014 సెప్టెంబర్ 8 న గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇల్లందు 24 ఏరియాకి చెందిన పులిపాటి లోకేష్ (సాయికుమార్), తన వరుస కు చెల్లెను అవినాష్ ప్రేమిస్తున్నాడని అతనికి వార్నింగ్ ఇవ్వడానికి ఇల్లందు వివిధ ఏరియాల కు చెందిన షేక్ అరీఫ్, నీలిమరి నాగరాజు, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఏలుగు సమంత్,తాళ్లపల్లి వంశీ, బండి శ్రీకాంత్, కరకుపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతల చెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లను పిలిపించి అవినాష్ పై ద్వేషం పెంచుకొని వార్నింగ్ ఇవ్వమని తన వర్ష కు చెల్లెలిని ప్రేమిస్తున్నాడని చెప్పేసి వార్నింగ్ అని చెప్పి వారిని ఉసిగొలిపినాడు. వారు అవినాష్ తో ప్రమాణం చేయించారు. అదే టైంలో నరేష్ తమ్ముడు శ్రవణ్ కలుగజేసుకొని నీలమర్రి నాగరాజును చెంప మీద కొట్టగా నరేష్ శ్రవణులు దాదాగిరీ చేస్తున్నారని, షేక్ హారీష్ ను నెట్టేశారు. దండు శ్రీను పెద్ద మనిషిగా, సతీష్, రమేష్, కృష్ణ, సంతోష్ లు అందరూ వచ్చి వారి గుంపును చెరువు కట్ట వరకు తరిమారు. నీలమర్రి నాగరాజు ఏలుగు సమంత్ అందరికీ ఫోన్ చేసి కరలు పట్టుకొని పదినిమిషాల్లో రమనగా ఆటోలలో అందరూ ఆయుధముల తో దిగారు. ఐదుగురు మీద దాడి చేశారు దండు శ్రీను కదలకుండా సతీష్, రమేష్, కృష్ణ, సంతోష్ లకు కూడా రక్త గాయాలు కాగా ఇల్లెందు కు చెందిన మహమ్మద్ ముగ్ధం అలీ (రషీద్) ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి. అశోక్ కేసు నమోదు చేసుకున్నారు. 2015 జూన్ 13 న హాస్పిటల్ లో దండు శ్రీను చనిపోయాడు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్స్ ఎన్. రమేష్, ఏ నరేందర్ లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 23 మంది సాక్షుల విచారణ అనంతరం, 15 మంది పై నేరం జరువైనది. ఇల్లెందు కు చెందిన షేక్ అరీఫ్, నేలమర్రి నాగరాజు, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఎలుగు సమంత్, పులిపాటి లోకేష్, తాళ్లపల్లి వంశీ, బండి శ్రీకాంత్, కాకరపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతల చెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లకు మూడు సంవత్సరంల జైలు శిక్ష ఒక్కొక్క మనిషి ఒక్కొక్కంటికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ఇల్లందు పి ఎస్ పిసి శ్రీనివాస్ లు సహకరించారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పేరెంట్, టీచర్స్ మీటింగ్ కు తల్లిదండ్రులు హాజరు కావాలి
- నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం, డిసెంబర్ 20:**
పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రం సింగిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా జరుపుతున్నందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. పాఠశాలల్లో పిల్లల కోసం పనిచేయడంలో వచ్చే సంతృప్తి దేనిలో రాదని కలెక్టర్ తెలిపారు.

పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పాఠశాలలో ఉన్న ఖాళీలను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తుందని, పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు.

పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు ధీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

పేరెంట్, టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు కలిసి హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ టీచర్లను తల్లి దండ్రులు ప్రశ్నించాలని, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

15 సంవత్సరాల తర్వాత విద్యార్థులు పెద్ద స్థాయికి చేరుకొని నేలకొండపల్లి పాఠశాలను గుర్తుంచుకునేలా మనం పని చేయాలని అన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి పొందాలి...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్ లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-20:** నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంత పర్శులకు స్వయం ఉపాధికి ఆర్సిఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలతో ఎన్నో బాధలు పడి, ధైర్యంగా నిలదొక్కుకున్నామన్నారు. నైపుణ్య కార్యక్రమం ద్వారా జీవన రీతిని, పద్ధతిని మార్చుకోనుటకు అవగాహన కలుగుతుందన్నారు. మహిళలు కుట్టుమిషన్, హెూమ్ నర్సింగ్, ఇస్తరాకులు, కప్స్, క్యాండీల్స్, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ తదితరాల్లో నైపుణ్యం పొంది, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నారు. మనం అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ బాగుంటే, నేనూ బాగుంటాను అనే భావన రావాలన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.


నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

ఈ సందర్భంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన మహిళలను సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదల్లో ఇండ్లు కొట్టుకుపోవడం, తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందని, ఇండ్ల నిర్మాణానికి మహిళలు కోరగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నట్లు, మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి పథక లబ్ది చేకూర్చనున్నట్లు, దశల వారిగా అర్హులందరికి ఇండ్లు మంజూరులు జరగనున్నట్లు తెలిపారు. కాలనీల్లో రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.

అనంతరం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హెూమ్ ను కలెక్టర్ సందర్శించారు. ఆశ్రమంలో అనాధలకు అందుతున్న సేవలను పరిశీలించారు. వరదల వల్ల దెబ్బతిన్న భవనాలు పరిశీలించారు. నీరు సాఫీగా వెళ్లిపోయేలా కార్యాచరణ చేయాలన్నారు. నష్టానికి ప్రభుత్వం నుండి సహకారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార జర్నల్, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రుహీ సింగ్ యొక్క నక్షత్ర ఫోటోషూట్



# ఆ బ్యూటీకి చాన్స్ ఇవ్వని పాన్ ఇండియా హిట్ ఇది!



'కేజీఎఫ్' రెండు భాగాలు పాన్ ఇండియాలో ఎంత పెద్ద విజయం సాధించాయో తెలిసిందే. ఆ సినిమాతో యశ్ పెద్ద స్టార అయిపోయాడు. దర్శకుడు పాన్ ఇండియాలో అవకాశాలు క్యూ కడుతున్నాయి. అదీ వందల కోట్ల రూపాయల సినిమాలు నిర్మించే అవకాశాలు వస్తున్నాయి. మిగతా టెక్నికల్ టీమ్ కి అన్ని భాషల్లోనూ ఛాన్సులొస్తున్నాయి. అగ్ర దర్శక-నిర్మాతలు అవకాశాలు కల్పిస్తున్నారు.
మరి అందులో నటించిన హీరోయిన్ శ్రీనిధి పరిస్థితి ఏంటి? అంటే! ఆమె కెరీర్ కేవలం ఆ సినిమా వరకే పరిమితం అయినట్లు కనిపిస్తోంది. కేజీఎఫ్ హిట్ తర్వాత అమ్మడు విక్రమ్ హీరోగా నటించిన కోబ్రాలో నటించింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా దారుణమైన ఫలితాలు సాధించింది. ఈ సినిమా గతేడాది ఆగస్టు లో రిలీజ్ అయింది. అంటే ఏడాది సమీపిస్తుంది. మరి శ్రీనిధి పరిస్థితి ఏంటి? అంటే ఇప్పటివరకూ మళ్లీ మరో సినిమాలో నటించే ఛాన్స్ రాలేదు. వైఫల్యం కారణంగా ఛాన్స్ రాలేదంటే? పర్వాలేదు. కానీ 'కేజీఎఫ్' లాంటి సక్సెస్ ఉన్నా హీరోయిన్ గా బిజీ కాకపోవడం మాత్రం ఆశ్చర్యకరమైన అంశమే. ఇది నిజంగా అమ్మడి బ్యాడ్ లక్ అనే అనాలి. ఎలాంటి విజయమాలు లేకుండానే చాలా మంది ఛాన్సులందుకుంటున్నారు. ఏదో భాషలో ఏదో సినిమా చేస్తూ కెరీర్ ని ముందుకు తీసుకెళ్తున్నారు. కానీ శ్రీనిధి మాత్రం అలా ప్లాన్ చేసుకున్నట్లు కనిపించలేదు. అవకాశాలు వస్తే చేయడం లేకపోతే లేదు అన్నట్లే వైఖరి కనిపిస్తోంది. సోషల్ మీడియాలో కూడా పెద్దగా కనిపించదు. గ్లామర్ అప్పీరియన్స్ కి తొలి నుంచి దూరమే. 'కేజీఎఫ్' లోనూ అమ్మడు డీసెంట్ గానే కనిపించింది. 'కోబ్రా'లోనూ అలాగే కనిపించింది. ఆరంకగా గ్లామర్ పాత్రలకు శ్రీనిధి దూరమని తెలుసతోంది. అయితే ఇదే నిబంధన అమ్మడిని రేసులో వెనక్కి నెట్టినట్లు చెప్పొచ్చు.

# హాట్ ఫోజులతో నభా విరహావేదన..!

కన్నడ బ్యూటీ నభా నటేష్ ని స్పెషల్ గా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఆమె తన అందాలతో ఎప్పుడో అందరి మనసులను దోచేసింది. మోడల్ గా కెరీర్ మొదలుపెట్టిన ఈ బ్యూటీ చాలా తక్కువ కాలంలోనే హీరోయిన్ గా గుర్తింపు సాధిం చింది. కన్నడలో వరస ఆఫర్లు రావడంతో ఈ బ్యూటీ పై టాలీవుడ్ దర్శకుల కన్ను పడింది. ఇంకేముంది నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమై అందరి దృష్టి ఆకర్షించింది. ఆ తర్వాత వరసగా ఆఫర్లు క్యూ కట్టాయి. ఇస్మార్ట్ శంకర్ లో అయి తే అదరగొట్టేసింది. అందం నటన విషయంలో తనకు తిరుగలేదని నిరూపించుకుంది. ఆ మూవీలో తన లోని గ్లామర్ డోస్ ని పరిచయం చేసింది. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో బ్యూటీ ఆఫర్లు క్యూ కట్టినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. అవకాశాలు తగ్గిపోయాయి. రావడానికి కొన్ని ఛాన్సులు వచ్చాయి కానీ పెద్దగా క్లిక్ అవ్వలేదు. అయినా ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆమె చేసిన హాట్ ఫోటో షూట్ చూసి అందరూ నోరెళ్ల పెడుతున్నారు. నభాలో ఇంత హాట్ యాంగిల్ దాగి ఉందా అని ఆశ్చర్యపోతున్నారు. బ్లాక్ కలర్ డ్రెస్ లో ఆమె చూపుతిప్పుకోనివ్వడం లేదు. మైండ్ బ్లాక్ ఫోజులతో పిచ్చెక్కిస్తోంది. ముఖ్యంగా ఓ ఫోటోలో అయితే విరహ వేదన పడుతున్నట్లే ఉంది. ఈ ఫోటోలు ఇప్పుడు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుం టున్నాయి. ఆమె ఫోటోలను చూసి హాట్ నెస్ ఓవర్ లోడెడ్ బ్యూటీ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# చిరు-పవన్ తర్వాత.. ఆ ఘనత దేవరకొండ సోదరుదలదే..



ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ అందులో కొన్ని చిత్రాలు మాత్రమే ఎప్పటికీ నిలిచిపోతాయి. మనసును హత్తుకుని ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఇప్పుడు 'బేబీ' సినిమా కూడా అదే కోవాకు చెందేలా అనిపిస్తోంది. ఎక్కడ చూసిన అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారు. ఏ నోట విన్నా కూడా ఈ చిత్రం పేరే వినిపిస్తోంది. ముఖ్యంగా యూత్ ఆడియెన్స్ అయితే ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయిపోయారు. అలాగే వసూళ్ల పరంగానూ బాక్సాఫీస్ ముందు మంచి కలెక్షన్స్ అందుకుంటోంది చిత్రం. నటుడిగా హీరోగా నిలుదొక్కుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్న ఆనంద దేవరకొండను.. ఈ ఒక్క చిత్రం ఎప్పటికీ గుర్తుండిపోయే భారీ సక్సెస్ ను ఇచ్చింది. పైగా ఇదే అతనికి తొలి విజయం కూడా. భవిష్యత్ లో అతడు మరిన్ని మంచి సినిమాల్లో నటించేందుకు ఓ మంచి ప్లాట్ ఫామ్ దొరికినట్లైంది. మరో విషయమేమిటంటే.. ఇండస్ట్రీలో ఇప్పటికే ఎంతో మంది బ్రదర్స్ హీరోలుగా రాణిస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్నారు. కానీ వారిలో చాలా మంద సక్సెస్ ట్రాక్ మీద నడవట్లేదు. ఇద్దరిలో ఎవరో ఒకరు మాత్రమే బ్లాక్ బాస్టర్ హిట్స్ అందుకుని కెరీర్ లో దూసుకెళ్తున్నారు. మరొకరు అడపాదడపా చిత్రాలు చేసుకుంటూ చిన్న చిన్న విజయాలను నమోదు చేసుకుంటున్నారు. అయితే ఈ విషయంలో మెగా ఫ్యామిలీ మాత్రం భిన్నమనే చెప్పాలి. ఎందుకంటే హీరోలుగా సక్సెస్ అయిన బ్రదర్స్ ఆ కుటుంబం నుంచి మాత్రమే ఉన్నారు. ఒకరు మెగాస్టార్ ఇంకొకరు పవర్ స్టార్. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బాస్టర్ హిట్స్ అందుకుని ఏ హీరోకు లేనంత భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్నారు. చిరు కెరీర్ లో ఎన్నో ఇండస్ట్రీ హిట్ లు బ్లాక్ బాస్టర్ హిట్లు కల్ట్ క్లాసిక్ హిట్లు చాలానే ఉన్నాయి. 'రుద్రవీణ' 'ఖైదీ' 'గ్యాంగ్ లీడర్' 'జగదీక వీరుడు అతిలోక సుందరి'.. ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే ఉంది. వీటిలో 'ఖైది'.. చిరు కెరీర్ కు భారీ టర్నింగ్ పాయింట్. ఆయన్ను ఓ మంచి స్థాయిలో నిలబెట్టింది. దీంతో ఆయన తిరుగులేని హీరోగా ఎదిగారు. అలానే పవన్ కెరీర్ లోనూ 'ఖుషి' 'బద్రి' 'తమ్ముడు' ఇలా ఎన్నో కల్ట్ క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. వీటిలో 'ఖుషి'.. పవన్ కెరీర్ కు పెద్ద ప్లస్. ఇప్పటికీ ఈ చిత్రం గురించి అంతా మట్లాడుకుంటూనే ఉంటారు. పాటలు కూడా సెన్సేషనల్ హిట్ అయ్యాయి. అలా ఒకే ఫ్యామిలీ నుంచి ఇద్దరు అన్నదమ్ములు హీరోలుగా భారీ సక్సెస్ ను అందుకున్నది ఇప్పటివరకు వీరిద్దరు మాత్రమే అని చెప్పొచ్చు.